ఉచిత వైద్య శిబిరానికి స్పందన



శిబిరంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు

గోల్కొండ: ఏకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో షేక్‌పేట్‌లో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి పరీక్షలు చేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ హాజరై మాట్లాడుతూ.. వైద్యుల సూచనల మేరకు అవసరం ఉన్నవారికి ఉచితంగా కళ్లద్దాలతో పాటు ఉచితంగా క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు కూడా చేయిస్తామన్నారు. కార్యక్రమంలో షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి.సత్యనారాయణ, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, సోనీ, ఉమర్, మక్బూల్, ప్రభు తదితరులు ఉన్నారు.

దసరాను ప్రశాంతంగా జరుపుకోవాలి

చాంద్రాయణగుట్ట: దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతాల రాజేందర్ అన్నారు. జంగమ్మెట్ డివిజన్‌లో పేద ప్రజలకు బుధవారం నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. అలాగే ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పి.సదా మణిశంకర్, మహేశ్, కిరణ్, లక్ష్మణ్, ఉదయ్, అశోక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన ఎగ్జిబిషన్ సొసైటీ పాలకవర్గం



నూతన ఉపాధ్యక్షుడు ఆర్.సుఖేష్‌రెడ్డి

అబిడ్స్: ఎగ్జిబిషన్ సొసైటీ నూతన పాలకవర్గం బుధవారం కొలువుదీరింది. ఉపాధ్యక్షుడిగా ఆర్.సుఖేష్‌రెడ్డి, కార్యదర్శిగా బీఎస్ రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా టి.చంద్రశేఖర్, కోశాధికారిగా డాక్టర్ సంజీవ్‌కుమార్ ఎగ్జిబిషన్ మైదానంలోని సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎగ్జిబిషన్ సొసైటీ అభివృద్ధికి పాటుపడడంతో పాటు సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యా సంస్థల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా చూస్తామన్నారు. రాబోయే నుమాయిష్‌ను పకడ్బందీగా నిర్వహించి మరింత ఖ్యాతిని పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు.



మహిషాసుర మర్దిని అలంకరణలో జెమ్మిచెట్టు దుర్గామాత



మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో మీరాలంమండి అమ్మవారు



ఉప్పుగూడ మహంకాళి మాతేశ్వరి అమ్మవారు



ఊంజల్ సేవలో సుల్తాన్‌షాహీ జగదాంబ అమ్మవారు



నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారు

వైభవంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమివ్వగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పలుచోట్ల అన్నదానాలు, హోమాలు చేపట్టారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మండపాల్లోని అమ్మవార్లను దర్శించుకున్నారు.

–అబిడ్స్, మెహదీపట్నం, చార్మినార్ జోన్ బృందం



లాల్‌దర్వాజా పూజల్లో సామ సుందర్ రెడ్డి



పూజల్లో తిరుపతి నర్సింగ్‌రావు తదితరులు



ఊంజల్ సేవ సందర్భంగా హారతి తీసుకుంటున్న భక్తులు



ఉస్మాన్‌గంజ్‌లో పూజలు చేసిన రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్



ఇమాంపురాలో ఇన్‌స్పెక్టర్ సునీల్‌కు సన్మానం..



అమ్మవారి వేషధారణలో చిన్నారులు



మీరాలంమండి మహాపూర్ణాహుతిలో ఆలయ కమిటీ చైర్మన్ అంజయ్య, పండితులు



గోల్కొండ కోటలో పూజల్లో హిందూ సేవా సమాజ్ సభ్యులు



ఇందిరానగర్‌లో ప్రణయ్‌కుమార్



పూజల్లో కాంగ్రెస్ నాయకుడు కె.వెంకటేశ్



గోషామహల్ కాంగ్రెస్ నాయకుడు సంతోష్ గుప్తా



అంబికానగర్ గాలి పోచమ్మ ఆలయంలో భక్తులు



గుడిమల్కాపూర్‌లో దేవర వంశీ తదితరులు

భక్తిశ్రద్ధలతో జల్సా మిలాద్ ఉన్ నబీ

గోల్కొండ: నానల్‌నగర్ డివిజన్‌లోని సాలార్ జంగ్ కాలనీ జామా మసీదులో జల్సా మిలాద్ ఉన్ నబీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, ఆల్ ఇండియా మజ్లిస్ ఏ ఫైజానే ముస్తఫా అధ్యక్షుడు రహీముల్లాఖాన్ నియాజీ మాట్లాడుతూ.. ప్రవక్త మహ్మద్ జీవితం ఆయన ప్రవచనాలు నేటికి అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో మౌలానా అవైస్ బుకారీ, మౌలానా ముజ్‌తబా రజ్వీ, మౌలానా జుబేర్ నక్ష్ బందీ, ఎంఎ బాసీద్ ఖాద్రీ, మహ్మద్ షాబాజ్ ఖాన్ నియాజీ తదితరులు పాల్గొన్నారు.

వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు



అవార్డు అందుకుంటున్న హరినారాయణరెడ్డి

గన్‌ఫౌండ్రీ: ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డును బుధవారం అందజేశారు. 48 ఏళ్లుగా సమాజంలో వెనుకబడిన, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన 6 వేల మందికి ఉచిత వివాహాలు, ఆలయాల్లో అన్నదానం, నిరుపేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలకు గాను అవార్డును అందజేసినట్లు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు చేపడుతానని హరినారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుసుమ బోగరాజు తదితరులు పాల్గొన్నారు.

మీరాలంమండి ఆలయ పూజారికి డాక్టరేట్

చార్మినార్: మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ ఆస్థాన పూజారి పురుషోత్తం కులకర్ణి వేదాంత జ్యోతిష్యంలో డాక్టరేట్ సాధించారు. కాశీ హిందీ విశ్వవిద్యాలయం నుంచి ఆయన వేదాంత జ్యోతిష్యంలో పీహెచ్‌డీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, చంద్రకళ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం టెంపుల్ ప్రాంగణంలో ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



విజయనగర్‌కాలనీ: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఈఎంఈ యూనిట్ ఎన్‌సీసీ కమాండింగ్ కల్నల్ క్యాంప్ ఆఫీసర్ ఎస్.సుధీర్‌కుమార్, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ మోహిత్ శర్మ అన్నారు. మాసబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ–1 ఈఎంఈ యూనిట్ ఎన్‌సీసీ సికింద్రాబాద్ గ్రూప్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. వారు పాల్గొని మాట్లాడుతూ.. కేన్సర్, తలసేమియా తదితర వ్యాధుల బారిన పడ్డ రోగులకు నిత్యం రక్తం అవసరం ఉంటుందన్నారు. ఎన్‌సీసీ క్యాంప్‌లో శిక్షణలో డ్రిల్, సైబర్ సెక్యూరిటీ లెక్చర్స్, న్యూస్ రీడింగ్, హెల్త్ అండ్ హైజీనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బాటిల్ క్రాఫ్ట్, బోర్డర్ ఏరియా ప్రొటక్షన్, ఫైరింగ్ తదితర విభాగాల్లో శిక్షణ పొందిన కేడెట్లు ఆయా రంగాల్లో సేవ చేసేందుకు సన్నద్ధంగా ఉంటారన్నారు. సంజీవని బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో కేడెట్లు, శిక్షణా సిబ్బంది, ఎన్‌సీసీ ఆఫీసర్, సి.కార్తీక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సాలార్‌జంగ్ మ్యూజియం మూసివేత

చార్మినార్: దసరా పండుగతో పాటు గాంధీ జయంతి సందర్భంగా గురువారం సాలార్‌జంగ్ మ్యూజియం సందర్శన ఉండదని సంబంధిత అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు గమనించాలని ఆయన కోరారు.

నేడు రావణ దాహనం



జియాగూడ: జియాగూడ ధార్మిక్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 2న సాయంత్రం జియాగూడ కేశవస్వామి కామధేను గోశాల వద్ద రావణ దహనం, దాండియా, బతుకమ్మ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు బి.శివకుమార్ యాదవ్, చైర్మన్ మహేష్కర్ కాంతిలాల్ పేర్కొన్నారు. సంజయ్ నగర్‌లో రావణ దహనం కార్యక్రమాల బ్రోచర్‌ను బుధవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్య అతిథులకు సన్మానం, బతుకమ్మ పోటీల విజేతలకు షీల్డ్ బహుమతులు అందిస్తామన్నారు. బీజేపీ జియాగూడ అధ్యక్షుడు జగదీష్ యాదవ్, ఉపాధ్యక్షులు కిషన్‌దామ, కె.శివాజీ, సలహాదారులు ముచ్చింతల సత్యనారాయణ, రమేశ్, రమేశ్ చౌగ్లే పాల్గొన్నారు.

ముగిసిన సంగీత నృత్యోత్సవాలు



గన్‌ఫౌండ్రీ: తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా రవీంద్రభారతిలో కొనసాగుతున్న సంగీత నృత్యోత్సవాలు బుధవారం ముగిశాయి. నగరానికి చెందిన నాట్య గురువు డాక్టర్ అరుణ భిక్షు శిష్యబృందం దేవీ దర్శనం పేరిట చేసిన కూచిపూడి నృత్యాంశాలు ఆకట్టుకున్నాయి. మహిషారుమర్దిని నృత్య నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా కనకదుర్గ అమ్మవారిని సుతిస్తూ జానపద భక్తి సంగీతం కరతాల ధ్వనులను అందుకుంది. కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ డాక్టర్ అలేఖ్య పుంజాల, సినీ దర్శకురాలు నందినిరెడ్డి, ఆర్.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం భాగ్యనగరం



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావుకు మెమోంటో అందజేస్తున్న ఠాకూర్ గోపాల్ సింగ్

అబిడ్స్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు భాగ్యనగరం నిలయమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు పేర్కొన్నారు. సీతారాంబాగ్‌లోని దత్తాత్రేయ నవగ్రహ ఆలయంలో బుధవారం జరిగిన దసరా వేడుకల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సీతారాంబాగ్‌లో ఏటా పెద్ద ఎత్తున నవరాత్రి ఉత్సవాలు చేస్తూ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింభంగా నిలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుడు ఠాకూర్ గోపాల్‌సింగ్ రాంచంద్రరావుకు మెమోంటోను అందజేసి సత్కారించారు. రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, వీహెచ్‌పీ రాష్ట్ర ప్రముఖ్ పగడాకుల బాలస్వామి, ఆలయ నిర్వాహకులు గోపాల్‌సింగ్, బద్రినాథ్ సింగ్‌తో పాటు పార్టీల నాయకులు మనీషా ఠాకూర్, భజరంగ్ గోప్, పప్పు మాత్రే, విజయ్ యాదవ్ పాల్గొన్నారు.